19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 23 మే 2025 పేజీలు : 8

## ప్రశాంతంగా పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు

- అర్ధరాత్రి క్షేత్రస్థాయిలో పర్యటించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 22 :** కొండగట్టు పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు స్వామి వారిని దర్శించుకునేలా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. బుధవారం అర్థరాత్రి సమయంలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అధికారులకు సిబ్బందికి సూచనలు చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేపట్టారు.

# జమ్మికుంట-రైల్వే స్టేషన్‌ను "అమృత్ భారత్"లో చేరుస్తాం

- కరీంనగర్-హసన్‌పర్తి నూతన రైల్వే లేన్ నిర్మాణంపై త్వరలో నిర్ణయం
- కరీంనగర్ తిరుపతి రైలు వారానికి 4సార్లు నడిచేలా చర్యలు తీసుకుంటా
- ఆధునీకరించిన కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 22 :** తమ ప్రభుత్వ హయాంలో రైల్వే స్టేషన్లు అభివృద్ధి చెందాయనడానికి కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణే నిదర్శనమని కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.దేశవ్యాప్తంగా ఆధునీకరించిన 103 రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్రమోదీ గురువారం వర్చువల్ గా ప్రారంభించారు. అందులో భాగంగా కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభ కార్యక్రమంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంజయ్ తోపాటు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి, రైల్వే శాఖ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ అతి త్వరలోనే జమ్మికుంట రైల్వే స్టేషన్ ను సైతం అమృత్ భారత్ పథకంలో చేర్చి ఆధునీకరిస్తామన్నారు. కరీంనగర్ నుండి హసన్ పర్తి వరకు 61 కి.మీల నూతన రైల్వే లేన్ నిర్మాణంపై సర్వే పూర్తి చేసి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు కూడా తయారు చేశామన్నారు. ఈ నూతన లేన్ నిర్మాణానికి రూ.1480 కోట్ల వ్యయం అవుతుందని డీపీఆర్ లో పేర్కొన్నారని, దీనిపై అతి త్వరలోనే కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. కరీంనగర్ నుండి తిరుపతికి ప్రతిరోజు రైలు నడపాలని తనతోపాటు పొన్నం ప్రభాకర్ సైతం లేఖలు రాశారని, అయితే రద్దీ, సాంకేతిక కారణాల రీత్యా అది సాధ్యపడలేదన్నారు. వారానికి రెండుసార్లు నడుస్తున్న ఈ రైలును వారానికి 4సార్లు నడిచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా 25 వేల కోట్ల వ్యయంతో 1350 రైల్వే స్టేషన్లను "అమృత్ భారత్" పథకం కింద ఆధునీకరిస్తున్నామని, వీటిలో రూ.2 వేల కోట్ల వ్యయంతో ఆధునీకరించిన 103 రైల్వే స్టేషన్లను ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్ గా ప్రారంభించుకోవడం సంతోషదాయకమని అన్నారు.ఏ దేశంలోనైనా రైల్వే, రోడ్లు, ఏవియేషన్ వ్యవస్థ బాగుపడితేనే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడతుందని తెలిపారు. ప్రధాని మోదీ ముందుచూపుతో మన దేశంలో రోడ్లు, రైల్వే, ఏవియేషన్ రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. మోదీ పట్టుదల, అకుంఠిత దీక్షవల్లే రైల్వే స్టేషన్ల రూపురేఖలన్నీ మారిపోతున్నాయని,మోదీ పాలనలో తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చారని పేర్కొన్నారు. గత 11 ఏళ్లలో తెలంగాణలో 20కి పైగా ప్రాజెక్టులు... 2,298 కిలోమీటర్ల మేర పనులు చేపట్టామని, ఒక్క తెలంగాణలోనే 42 వేల 119 కోట్ల రూపాయల విలువైన రైల్వే పనులు ప్రస్తుతం వివిధ దశల్లో కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే బడ్జెట్ లో తెలంగాణ రైల్వే ప్రాజెక్టులకు 5 వేల 337 వేల కోట్ల రూపాయలు కేటాయించామని అన్నారు.కరీంనగర్ రైల్వే స్టేషన్కు .రూ.27 కోట్లకుపై వెచ్చించి ఆధునీకరణ పనులు పూర్తి చేశామని, ఎయిర్పోర్టును తలపించే విధంగా లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఫుట్ఓవర్ బ్రిడ్జిలు, ఏసీ వెయిటింగ్ హాళ్లు, నాన్ ఏసీ హాల్స్, ఫుడ్ కోర్టులు, రెస్టారెంట్లు, టాయిలెట్లు, రిజర్వేషన్ కౌంటర్లు, టికెట్ కౌంటర్లు, సోలార్ పవర్ ప్లాంట్, రోడ్డు అభివృద్ధి, ప్లాట్‌ఫారం షెల్టర్ ఏర్పాటు చేశామని వివరించారు. వచ్చే నెలాఖరులోగా ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణంలో ఒక లైన్ ను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని, హసన్ పర్తి కరీంనగర్ రైల్వే లేన్ ఏర్పాటుకు సంబంధించి సర్వే నిర్వహించి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు కూడా రూపొందించామని, 2లో

# కాషాయ సంద్రమైన కొండగట్టు

- రామ లక్ష్మణ జానకీ జై బోలో హనుమాన్ కి
- కొండగట్టులో ఘనంగా హనుమాన్ పెద్ద జయంతి
- కనుల విందుగా అంజన్న బారసాల
- జోల పాడుతూ ఉయ్యాలలూపిన అర్చకులు
- తరలివచ్చిన లక్షలాది దీక్షాపరులు, భక్తులు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,మే 22 :** చెట్టు చేమలతో పచ్చగా ఉండే కొంగడట్టు కాషాయ వర్ణాన్నీ పులుముకున్నది. లక్షలాదిగా తరలివచ్చిన మాలధారులతో ఉంటున్న క్షేత్రం భక్తజనసంద్రాన్ని తలపించింది. కొండగట్టులో వెలసిన అంజన్న... మీ ఆండా దండా మాకుండాలని కొబ్బరి కాయలు.. పూలూ పండ్లూ మీకు తెస్తుమయ్యా... అంటూ పాటలు పాడుతూ, రామ నామ స్మరణలు, హన్మాన్ చాలీసాలు, ఆంజనేయ స్వామి దండకాలతో, ఆటపాటలతో అంజనేయ స్వామి దీక్షాపరులు గురువారం భక్తి పారవశ్యంలో మునిగితేలారు. ఆంజనేయ స్వామి మూల విరాట్టుకు పంచామృతాలతో అభిషేకాలు చేసి భద్రాద్రి రాములోరి పట్టువస్త్రాలతో అలంకరించిన అర్చకులు స్వామి వారికి జోల పాటలు పాడుతూ ఉయ్యాలలూపి వైభవోపేతంగా బారసాల చేశారు.

**వైభవోపేతంగా హనుమాన్ పెద్ద జయంతి...**

ప్రతి సంవత్సరం వైశాఖ బహుల దశమి రోజున 2లో

### పుష్కరాలు సజావుగా

# సాగేలా ప్రతి అధికారి పనిచేయాలి

- దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (కాళేశ్వరం పుష్కర ఘాట్). మే 22 :** కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలు సజావుగా సాగేలా ప్రతి అధికారి పని చేయాలి అని దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య ర్ అన్నారు.సరస్వతి పుష్కరాల నిర్వహణ ఏర్పాట్లపై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ గురువారం ఈఓ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. 8 రోజుల పాటు వైభవంగా కొనసాగిన సరస్వతి పుష్కరాలు రానున్న నాలుగు రోజుల పాటు మరింత విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ పేర్కొన్నారు.గురువారం ఈఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, దేవస్థానం ఈఓ మహేష్ లతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో శైలజా రామయ్యర్ మాట్లాడుతూ, గత 7 రోజుల కాలంలో జరిగిన పుష్కరాల నిర్వహణ పట్ల అభినందించారు.వచ్చే నాలుగు రోజులు భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశముండటంతో ముందస్తుగా అన్ని విభాగాలతో సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.భద్రత,వైద్యం,రవాణా, తాగు నీటి, పారిశుధ్యం, వర్షాలు వల్ల విద్యుత్ సమస్యలు, జాగ్రత్తలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పుష్కరాల 2లో

## నేటి నుండి రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు

**చురకలు విలేకరి, ధర్మపురి, మే 22 :** రాజీవ్ యువ వికాసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు నిర్ణయించిన తేదీలలో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని అభ్యర్థులు ధ్రువీకరణ పత్రాలతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఎంపిడిఓ రవీందర్ తెలిపారు. మండలంలోని 23 తేదీ న మండలం లోని అన్ని గ్రామాలకు చెందిన ఎస్టి,ఈబీసీ,క్రిస్టియన్ మైనార్టీ, మైనార్టీల అభ్యర్థులకు, ఎస్సీ అభ్యర్థులకు 24 తేదీన అరెపల్లి, దొంతపూర్, మగ్గిడి ఎడపల్లి,దోనూరు, గదేపల్లి, అభ్యర్థులకు ఉదయం 10 గంటల కు,జైన,కోసునుర్ పల్లె,కమలపూర్,రామయ్య పల్లె,నాగరం, అభ్యర్థులకు మధ్యాహ్నం 2 గంటలకు,26 తేదీ రాజారాం,పెద్ద నక్కలపెట్,దమ్మన్నపేట్, రాయపట్నం, అభ్యర్థులకు ఉదయం 10గంటలకు, తిమ్మాపూర్, బూర్గుపల్లె, తుమ్మెనాల,తీగల ధర్మారం, నేరేళ్ల అభ్యర్థుల కు మధ్యాహ్నం 2 గంటలకు, బిసి అభ్యర్థులకు 27 వ తేదీ అరెపల్లి, దొంతపూర్, మగ్గిడి ఎడపల్లి, దోనూరు, గదేపల్లి, అభ్యర్థులకు ఉదయం 10 గంటలకు జైన,కోసునూర్ పల్లె, కమలపూర్, రామయ్య పల్లె, నాగరం, అభ్యర్థులకు మధ్యాహ్నం 2 గంటల కు,28 వ తేదీ రాజారాం, పెద్ద నక్కలపెట్, దమ్మన్నపేట్, అభ్యర్థులకు ఉదయం 10 గంటల కు,తీగల ధర్మారం,నేరేళ్ల, అభ్యర్థులకు మధ్యాహ్నం 2 గంటల కు,29 తేదీ న రాయపట్నం, తిమ్మాపూర్, తుమ్మెనాల, బురుగు పల్లె,నర్సయ్య పల్లె,బుద్దేశ్ పల్లె అభ్యర్థులకు ఇంటర్వ్యూలో నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తామని ఎంపిడిఓ రవీందర్ తెలిపారు.

## పుష్కరాలు సజావుగా సాగేలా ప్రతి అధికారి పనిచేయాలి

**మొదటి పేజీ తరువాయి...**నిర్వహణకు సంబంధిం చిన ప్రస్తుత పరిస్థితుల పై సమగ్రంగా వివరించారు.అవసరమైన చోట అదనపు అధికారులు,సిబ్బంది, మెడికల్ టీమ్స్ మోహరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ పుష్కరాల్లో పాల్గొన్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు సమర్థవంతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## పెద్ద హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న పెద్దపెల్లి ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 22 :** పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు నిర్వహించారు.పెద్ద హనుమాన్ జయంతిని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా మల్యాల కొండగట్టు శ్రీ. ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే విజయరమణా రావు ని వేదమంత్రాలతో ఆశీర్వాదించారు..ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినిపల ప్రకాష్ రావు, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, దుగ్యల సంతోష్ రావు, సుల్తానాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలుక సతీష్, పోల్సని సునీల్ రావు మరియు పెద్దపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాల నరేష్ మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఏక్తా యాత్ర ర్యాలీకి పటిష్ట బందోబస్తు

**-కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం**



**చురకలు ప్రతినిధి కరీంనగర్,మే 22 :** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురు వారంనాడు కరీంనగర్ నగరంలో నిర్వహించనున్న హిందూ ఏక్తా యాత్ర ర్యాలీ కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. ఈ సందర్భంగా ర్యాలీ విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులకు ఆయన బ్రీఫింగ్ నిర్వహించారు.సుమారు 400 మంది పోలీసు అధికారులు బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నారని ఆయన పేర్కొన్నారు.సున్నితమైన ప్రాంతాల్లో స్టాటిక్ ఫోర్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, రూఫ్‌టాప్ నిఘా, మొబైల్ పెట్రోలింగ్ పార్టీలు వంటి పలు రకాల విధులను కేటాయించి నట్లు కమిషనర్ తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన అన్ని చోట్ల దారి మళ్లింపు చర్యలు చేపట్టినట్లు వివరించారు. హిందూ ఏక్తా యాత్ర శోభాయాత్రకు సంబంధించి పోలీసు శాఖ తరపున అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపట్టినట్లు కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం స్పష్టం చేశారు.

# జమ్మికుంట-రైల్వే స్టేషన్‌ను "అమృత్ భారత్"లో చేరుస్తాం

**మొదటి పేజీ తరువాయి...**61 కి.మీల మేరకు ఈ రైల్వే లేన్ ను నిర్మించడానికి రూ.1480 కోట్లు వ్యయమవుతుందని డీపీఆర్ లో పేర్కొన్నారని దీనిపై అతి త్వరలోనే కేంద్రం నిర్ణయం తీసుకోబోతోందని తెలిపారు. కరీంనగర్ నుండి తిరుపతి రైలు ప్రతిరోజు నడిపేలా చూడాలని గతంలో కేంద్ర రైల్వే మంత్రిని కోరానని, సాంకేతిక సమస్యలవల్ల సాధ్యం కాలేదని అన్నారు. ఇబ్బందులను అధిగమించి వారానికి నాలుగుసార్లు నడిపేలా కృషి చేస్తానని తెలిపారు.రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక హంగులతో రైల్వే స్టేషన్లను ఆధునికరించడం ఎంతో అవసరం అన్నారు. తాను ఎంపీగా ఉన్న సందర్భంలో కరీంనగర్ రైల్వే స్టేషన్ కోసం కృషిచేసిన విషయాన్ని గుర్తు చేశారు. కరీంనగర్ నుండి తిరుపతికి నడుస్తున్న రైలు వారానికి రెండుసార్లు మాత్రమే ఉందని, ఈ రైలును కనీసం వారానికి నాలుగు రోజులు నడపాలని కోరారు. అదే విధంగా కరీంనగర్ నుండి అత్యధిక మంది ముంబై, షిరిడి వెళుతుంటారని, వారి అవసరాల దృశ్య కరీంనగర్ నుండి ఆ ప్రాంతాలకు రైలు నడపాలని కోరారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు చిన్న మైల్ అంజిరెడ్డి, మల్కా కొమురయ్య, అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్ ఆర్.గోపాలకృష్ణన్, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తదితరులు పాల్గొన్నారు.

# కాషాయ సంద్రమైన కొండగట్టు



**మొదటి పేజీ తరువాయి...**
నిర్వహించే పెద్ద హన్మాన్ జయంతిని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో గురువారం వైభవోపేతంగా నిర్వహిం చారు.పెద్ద జయంతి సందర్భంగా ఆలయ అర్చకులు ఉదయం 9 గంటల కు స్వామి వారికి తిరుమంజనం, ద్రాబిక పారాయణాలు చేసి దందనా లంకరణ చేశారు.అనంతరం స్వామి వారికి బాలభోగం,గిన్నె తీర్థం అందచే శారు. ఉ.10.00 గంటలకు తులసీ అర్చన చేసిన అనంతరం మంగళ వాయిద్యాలతో అర్చకులు పుష్కరిణి నుండి కిందెలతో నీరు తెచ్చి స్వామి వారి మూల విరాట్ కు అభిషేకము, పంచామృత క్షరాభిషేకము, సహస్ర నాగవల్లి అర్చన చేసి స్వామి వారి మూలవిరాళ్లకు పట్టు వస్త్రాలు అలం కరించి వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు.యాగణాలలో వేదపండితులు, అర్చకులు యాహ్నిక గ్రీకుండా త్మక యజ్ఞాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించి స్వామి వారి ఉత్సవ మూర్తికి పట్టువస్త్రాలతో అలంకరించారు.

**అచ్చితానంద జోజో ముకుందా..**

స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం స్వామి వారిని ఊయలలో జో అచ్చితానంద జోజో ములకుడా... లాలీ పరమానంద రామ గోవిందా.. అంటూ ఊయల సేవ చేశారు. ఊయల సేవ అనంతరం పూర్ణాహుతి చేసి ఉత్సవ మూర్తులను యాగశాల నుండి ఆలయప్రవేశం గావించి మంత్ర పుష్పం, మహానివేదన సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు ఉందచేశారు. సాయంత్రం స్వామి వారికి ఆరాధన నిర్వహించారు. అనంతరం అమ్మ వారికి కుంకుమార్చన చేసి ఓడిబియ్యం సమర్పించి ఆలయంలో సహస్రదీపాలలం కరణచేసి శ్రీ వెంకటేశ్వర స్వామిని గరుడవాహనంపై ఊరేగించారు. చివరగా శంశణో ద్యాసన కార్యక్రమాన్ని నిర్వహించి స్వామి వారలను మంత్రపుష్పం, మహానివేదన సమర్పించి సామూహిక భజనలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.

**ఉప్పెనలా తరలివచ్చిన దీక్షాపరులు....**

జయంతి ఉత్సవాల్లో రెండో రోజు సాయంత్రం వరకు భుక్తుల రాక పల్చగానే ఉండగా బుధవారం సాయంత్రం నుండి చీమల దండులా స్వామి దీక్షాపరులు కొండగట్టుకు తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుండి పాదయాత్రగా తరలివచ్చిన దీక్షాపరులు గుట్ట కింద చెట్ల కింద సేదదీరి ఎండ తగ్గగానే గుట్ట మీదిటి ఉప్పెనలా రావడం ప్రారంభమైంది. హన్మాన్ పెద్ద జయంతిని పురస్కరించుకొని నలు మూలల నుండి కాలినడకన, వివిధ వాహనాల్లో దీక్షాపరులు, భక్తులు రెండు లక్షలకు పైగానే కొండగట్టుకు చేరుకున్నారు. కొండగట్టుకు చేరుకున్న భక్తులు ఉత్కంత నియమ నిష్టలతో తాము తీసుకున్న మండల, అర్ధమండల, 11 రోజుల ఆంజనేయ స్వామి దీక్షలను స్వామి వారి సన్నిధిలో విరమించారు. దీక్షలను విరమించిన భక్తులుస్వామి వారికి తలనీలాలు సమర్పించి పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకొని ఇరుముడులు ముట్టచెప్పి మొక్కులు చెల్లించుకున్నారు. బుధవారం సాయంత్రం ఆరు గంటల నుండి జయంతి రోజయిన గురువారం సాయంత్రం వరకు దీక్షా విరమణ కార్యక్రమాన్ని నిర్విరామంగా నిర్వహించడం వల్ల భక్తులు సాఫీగా మాల విరమణ చేశారు.

**స్వామివారిని దర్శించుకున్న విప్, చొప్పదండి ఎమ్మెల్యే.....**

హన్మాన్ పెద్ద జయంతిని పురస్కరించుకుని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యంలు గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వీరు ఆలయంలో పత్యేక పూజాధి కార్యక్రమాలు నిర్వహించారు.

# భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

**-రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (కాళేశ్వరం పుష్కరఘాట్ )మే 22 : కాళేశ్వరం లోని సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. గురువారం సరస్వతి నవరత్న మాలా హారతి 8వ రోజు కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పాల్గొన్నారు .సరస్వతి పుష్కరాల సందర్భంగా సరస్వతి ఘాట్ వద్ద ప్రతి రోజు సాయంత్రం నిర్వహిస్తున్న సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమం అద్భుతంగా కొనసాగుతోందని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.గురువారం పుష్కరాల 8వ రోజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. వర్షంలో తడుస్తూనే మంత్రి, కలెక్టర్, ఎస్పి, భక్తులు హారతి కార్యక్రమాన్ని వీక్షించారు.ఈ సందర్భం గా మంత్రి సరస్వతి మాతకు ఘనంగా హారతి ఇచ్చి పుష్కరాల పవిత్రతను, మహాత్మ్యతను వివరిం చేందుకు ప్రతి రోజు కాశి పండితులచే ఘనంగా సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని తెలిపారు.భక్తులు హారతి కార్యక్రమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో సరస్వతి దేవిని దర్శించుకుంటున్నారని అన్నారు. పుష్కరాల నిర్వహణపై మంత్రి శ్రీధర్ బాబు జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలను విజయవంతంగా నిర్వహి స్తున్న అధికారులను అభినందించారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ పుష్కరాల నిర్వహణకు కృషి చేస్తున్నం దుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ప్రజలందరిలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించే విశిష్ట కార్య క్రమం అని పేర్కొన్నారు. సరస్వతి పుష్కరాలు మే 26వ తేదీ వరకు కొనసాగనున్న నేపథ్యంలో భక్తులు పెద్దఎత్తున తరలివచ్చే అవకాశం ఉందని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీకిరణ్ ఖరే తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదకుంటుంబాలకు చేయూత

**-కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (22) :** ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పెదకుంటుబలకు చేయుత నిస్తుదని జగిత్యాల జిల్లా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన 8 లక్షల 28 వేల రూపాయల విలువగల 28 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల ను స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ నియెజిక వర్గంలోని ప్రజలు అనరోగ్యం పాలు అయితే తనను సంప్రదించి అసుపత్రి బిల్లులు అందిస్తె ముఖ్య మంత్రి సహనిథి ధ్వార డబ్బులు వచ్చే ల చుస్తానన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు నేమురి సత్యనారాయణ, నోమల లక్ష్మరెడ్డి, పుప్పాల నర్సయ్య, దోంతుల తుక్కరాం, జాజల జగన్ రావు,రెబ్బటి రాజేంధర్, నల్ల తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్‌కు ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 22 :** ఇబ్రహీంపట్నం ఉత్తమ ఎస్ హెచ్ ఓ గా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ,డి జిపి నుండి ప్రశంస పత్రం అందుకున్న ఎస్ ఐ అనిల్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్రంలో 10 ఉత్తమ పోలీస్ స్టేషన్లో ఎస్ హెచ్ ఓ లుగా ఎంపిక కాగ అందులో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం ఉత్తమ ఎస్ హెచ్ ఓ గా ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ ఎంపిక కావడం గర్వకారణం అన్నారు.. క్యూఆర్ కోడ్, సిటిజన్ ఫీడ్ బ్యాక్‌లో ఉత్తమ ప్రతిభ కనబరచి తెలంగాణ డిజిపి డాక్టర్ జితేందర్ చేతుల మీదుగా బుధవారం ఇబ్రహీంపట్నం ఎస్ ఐ అనిల్ బెస్ట్ ఎస్‌హెచ్‌ఓగా అవార్డును, క్యాష్ రివార్డును డిజిపి చేతుల మీదుగా హైదరాబాద్ డీజీపీ కార్యాలయంలో అందుకోవడం గొప్ప విషయం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మాజీ పట్టణ అధ్యక్షులు ఖుతుబోద్దిన్ పాషా, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కొడిమ్యాల దీపక్ రాజ్ , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్లూరి సాగర్,ఎన్ఎస్ యుఐ కార్యదర్శి చీమల రాజు,మాజీ ఎంపీటీసీ తిమ్మని రాములు,కనుక దినేష్ ,హరిదాసు, కోరే రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

**-రైతుల విషయంలో రాజకీయాలు చేయడం సరికాదు**

**-రైతులు ఆందోళన పడవద్దు**

**-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 22 :** తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతుల విషయం లో రాజకీయాలు చేయడం సరికాదని, రైతులు ఆందోళన పడవద్దని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో 428 వడ్ల కొనుగోలు కేంద్రాల ద్వారా నేటి వరకు 65,554 మంది రైతుల నుండి 3.88 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయ డం జరిగిందని,దీనికి గాను 723.46 కోట్ల రూపాయలను 54132 మంది రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిం దన్నారు. మిగిలిన రైతులకు కూడా డబ్బులు జమ చేస్తామని,గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో రైతులు తమ వడ్లు ఎప్పుడూ కొనుగోలు చేస్తారో అని పడి గాల్పులు కాయల్సిన పరిస్థితి ఉండేదని, కానీ మన ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మద్దతు ధరతో గ్రేడ్ ఏ రకానికి క్వింటాల్ కు 2320 రూపాయలు, సాధారణ రకానికి 2300 రూపాయలు, సన్న రకాలకు 5వందల బోనస్ లు అదనంగా చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కొనుగో లు కేంద్రాల వద్ద ఇంకా 15 శాతం వడ్లు కొనుగోలుకు సిద్ధంగా ఉన్నాయని, బుధవారం నుండి కురుస్తున్న అకాల వర్షాలకు ధాన్యం తడవడం జరిగిందనీ, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొను గోలు చేస్తుందన్నారు. రైతులు ఆందోళన కు గురికావాల్సిన అవసరం లేదని, మిగిలిన ఆ 15 శాతం వడ్లను కూడా హామలీల సంఖ్యను పెంచి కొనుగోళ్ళు పూర్తి చేయాలని అధికారులను ఆదేశిం చడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ పాలకులు రైతుల గురించి పట్టించు కోలేదని,గతంలో మంత్రిగా వ్యవహరిం చిన కొప్పుల ఈశ్వర్ వద్దకు రైతులు వెళ్ళి మిల్లర్లు కటింగ్ పేరుతో దోచుకుం టున్నారని విన్నవించినా వెళ్లి మిల్లర్లతో మాట్లాడుకోవాలని నిర్లక్ష్యంగా సమాధా నం చెప్పడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎక్కడ రైతులకు ఇబ్బందు లు కలిగించకుండా, ఎక్కడ కటింగ్ లేకుండా పూర్తిగా పారదర్శకత తో జిల్లా అధికారుల పర్యవేక్షణలో ధాన్యం కొనుగోలు చేపడుతున్నా మన్నారు. రైతుల విషయంలో రాజకీ యాలు చేయడం సరికాదని,గత ప్రభుత్వంలో రైతులుకు ట్రక్ షీట్లు,ధర్మ కంట రసీదులు ఇలాంటివి ఇచ్చేవారు కాదని, ఒక సంచికి 6 నుండి 9 కిలోల వరకు కటింగ్ చేసేవారని,కాంగ్రెస్ ప్రభుత్వం లో నిబంధనలకు అనుగుణంగా పూర్తి గా అధికారుల పర్యవేక్షణలో ధాన్యం కొనుగోలు చేపట్టడం జరుగుతుందన్నా రు. ఇంకా ఎక్కడైనా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విషయంలో కూడా ఆ ప్రాం తంలో ఉన్న ప్రభుత్వం స్థలంలో కేంద్రా లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రానున్న రోజుల్లో కూడా విత్తనాలు, ఎరువుల సరఫరాలో జాప్యం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

# ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు విలేకరి, రాయికల్, మే 22:** బోధనలో నైపుణ్యం పెంచేందుకు ఉపాధ్యాయులకు ఇచ్చే శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు అన్నారు. గత మూడు రోజులుగా జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు శిక్షణ శిబిరాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. అనంతరం వృత్యంతార శిక్షణ కేంద్రంలో డీఎస్సీ 2008 ఉపాధ్యా యులు మండల విద్యాధికారి రాఘవల ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో డీఎస్సీ 2008 ఉపాధ్యాయులు మధుసూదన్,నాగిరెడ్డి రమేష్ రెడ్డి,జై సింగ్,జ్యోతి, ఉమరాణి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి ఆలయ గోపురంపై పిడుగు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (22) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదురు గ్రామంలో ఆంజనేయస్వామి అలయ గోపురం పై గురువారం పిడుగు పడ్డ ఘూ చోటుచేసుకుంది. మండలం లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శ్రీ స్వయంభూ వీర ఆంజనేయ స్వామి దేవస్థానం పై పిడుగు పడి గోపురం కింద పడి ధ్వంసమైంది. అలయన్ని దేవలయకమిటీ సభ్యులు పరిశీలించి మరమ్మతులు చేయనున్నారు.

# రాష్ట్ర బిజెపి నాయకులు నవిన్‌ను కలిసిన నాయకులు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (22) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని తిమ్మపుర్, వేములకుర్తి బిజెపి నాయకులు భారతియ జనతా పార్టీ నాయకులు గుజ్జే గంగాధర్,బోడ్ల గౌతమ్ అధ్వర్యంలో గురువారం కోరుట్ల పణంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకు లు సురభి నవిన్ ను కలిశారు. ఇబ్రహింపట్నం మండల పార్టి స్థితి గతులపైన అధ్యనం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో కోమ్ములరాజు తదితరులు పాల్గొన్నారు.

# సియంఆర్‌యఫ్ చెక్కు పంపిణీ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (22) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో గురువారం ఇటివల అనరోగ్యం పాలైన మెడికల్ బిలను ముఖ్యమంత్రి సహయనిధి అర్జీ చేసుకోగ మంజురైన చెక్కును లబ్దిదారు బర్కం శంకర్ కు భిఆర్ ఎస్ నాయకులు సున్నం సత్యం, అసతి పెద్ద రాజం అందచేశారు. ఈకార్యక్రమంలో డి 24 మాజీ వైస్ చైర్మన్ ఎడిపెల్లి మురళి, బస మల్లేష్,రౌతు గంగారాజం తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 22 :** మల్లాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో 1,256,000/- పన్నెండు లక్షల యాభై ఆరువేళ రూపాయల విలువగల 45 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్..

# పాత్రికేయుల సమస్యలపై సమిష్టి పోరు

**-జర్నలిస్టులకు అండగా టీడబ్ల్యూజేఎఫ్**
**-రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 22 :** రాష్ట్రంలోని జర్నలిస్టులకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) సంఘం ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. పాత్రికేయుల సమస్యల పై సమిష్టి పోరాటానికి సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. జర్నలిస్టులు ఎవరికీ భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి సంఘంలో సభ్యత్వం పొందడం ద్వారా సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన కోరారు. గురువారం జగిత్యాలలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ముఖ్య నేతల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్ల జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఇంత వరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. జర్నలిస్టులంతా ఏకమై రాబోయే రోజుల్లో సమస్యలపై బలమైన పోరాటం చేయడానికి సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు. అలాంటి సంఘాల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలన్నారు. చిన్న, పెద్ద పత్రికల జర్నలిస్టులు, యువ జర్నలిస్టులు, ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మాసాల్లో అన్ని జిల్లా మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ద్యావర సంజీవ రాజు, వేములవాడ అధ్యక్షుడు తొగరి కరుణాకర్, జగిత్యాల జిల్లా సంయుక్త కార్యదర్శులు రేడిగుంట శ్రీనివాస్, రాగం రమేష్, సీనియర్ పాత్రికేయులు ఎం రవీందర్ రావు, కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

**సన్నాహక కమిటీ ఏర్పాటు...**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా మహాసభ నిర్వహణకు ఐదుగురు సభ్యులతో సన్నాహక కమిటీ ఏర్పడింది. ఈ కమిటీలో ద్యావర సంజీవ రాజు, ఎ. కిషన్ రెడ్డి, ఆర్.శ్రీనివాస్, రాగం రమేష్, ఎ.లింగారెడ్డి సభ్యులుగా ఉన్నారు.

# లింగ సమానత్వంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 22 :** లింగ సమానత్వంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత అన్నారు. స్థానిక ఓల్డ్ హైస్కూల్ జగిత్యాలలో జరుగుతున్న ఐదు రోజుల ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమానికి హాజరై ఆమె మాట్లాడు తూ మహిళలకు పురుషులకు రాజ్యాంగం సమాన హక్కు కల్పించిందని, పాఠశాలలోగాని, ఇంటిలో గాని బాలబాలికలను సమానంగా చూడాలని వారి కోరారు. విద్యార్థులను బాగా చదివించాలని, ముఖ్యంగా బాలికల విద్యను ప్రోత్సహించాలని మంచి విద్యావంతురాలైన... కుటుంబాన్ని చక్కగా పోషిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు చాలా చక్కగా పనిచేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము, జగిత్యాల అర్బన్ మండల విద్యాధికారి చంద్రకళ, రిసోర్స్ పర్సన్స్ సిహెచ్ పి శ్రీనివాస్ నాయుడు, కృష్ణ సాయి, రాజకుమార్, చంద్రశేఖర్, దేవేందర్ రెడ్డి, జగదీశ్వర్, పిఆర్టియు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డిపిఒలో భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు




**చురకలు ప్రతినిధి, జగిత్యాల,మే 22 :** భాగ్యరెడ్డి వర్మ జయంతిని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గురు వారం ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడు తూ దళిత ఉద్యమానికి పునాదులు వేసిన ప్రముఖ సంఘ సంస్కర్త అని, హైదరాబాద్ సంస్థానంలో ఆయన చేసిన కృషి సామాజిక న్యాయం, విద్యా అభివృద్ధి, దురాచారాల నిర్మూలన వంటి అనేక రంగాల్లో మార్గదర్శకంగా నిలిచిందన్నారు. మొదట దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారని, జగన్మిత్ర మండలి, మన్యసంఘం, సంఘసంస్కార నాటకమండలి, అహింసా సమాజలను స్థాపించి హైదరాబాదు ప్రాంతంలో సంఘ సంస్కరణలకై కృషిచేశారన్నారు. భాగ్యరెడ్డివర్మ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం అని ఆయన ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బి డిఎస్పి వెంకటరమణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు, ఆర్ఎస్ఐ రమేష్ ,డీపీవో ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన విప్ అడ్లూరి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 22 :** బుగ్గారం మండలం కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా బుధవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన వడ్లను పరిశీలించి రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకొని. జిల్లా కలెక్టర్,అధికారులతో మాట్లాడటం జరిగిందని, రైతులు ఎవ్వరు అధైర్య పడాల్సిన అవసరం లేదని తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,ఎక్కడ రైతులకు ఇబ్బందులు కలిగించకుండా ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుందని, ఎక్కడ ట్రాన్స్పోర్ట్ కు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించడం జరిగిందని,ఏమైనా ఇబ్బందులు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (22) :** రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు గురువారం పారంభమైయ్యాయి. జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల పరిధిలో గ్రామాల యువకులు రాజీవ్ యువ వికాసం పథకం 2024-25 సవత్సరం నకు గాను కేటాయించబడిన బ్యాంకు అనుసంధాన స్వయం ఉపాధి పథకాలకు వ్యక్తిగత రుణాల కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులు ఎస్టి కార్పోరేషన్ వారిగా ఇబ్రహింపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో ,సంబదిత బ్యాంకు అదికారులు ఇంటర్వ్యూ నిర్వహించారు. లబ్దిదారుల నుండి ఆన్లైన్ దరఖాస్తు ఫారం,ఆధార్ కార్డ్,రేషన్ కార్డ్,కుల ధృవీకరణ పత్రము,ఆదాయ ధృవీకరణ పత్రము,బ్యాంక్ ఖాతా,రెండు ఫోటోలు,పాన్ కార్డ్ లను పరిశీలించారు. ఇంటర్వ్యూకు భారిగ యువత తరలి వచ్చారు.ఈకార్యక్రమంలో వివిధ బ్యాంకు అదికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**చురకలు విలేకరి, కోరుట్ల, మే 22 :** కోరుట్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణానికి చెందిన రూ. 9,67,000 విలువ గల 35 సీఎంఆర్ఎఫ్ చెక్కులను, కోరుట్ల మండలానికి చెందిన రూ.5,20,000 విలువగల 19 చెక్కులను లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి



**చురకలు విలేకరి, మల్లాపూర్, మే 22 :** ప్రతి ఒక్క రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరుట్ల ఏడీఏ రమేశ్ రైతులకు సూచించారు. గురువారం మండలంలోని ముత్యంపేట, సాతారం, వేంపల్లి, మల్లాపూర్ గ్రామాల్లోని ఎరువులు, విత్తనాల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులు తప్పనిసరిగా గుర్తింపు పొందిన కంపెనీల విత్తనాలను ప్రభుత్వ ఆమోదించిన డీలర్ల వద్దనే కొనుగోలు చేసి బిల్లులను పొందాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఈ ఫార్మర్ ఐడి అనుసంధానం చేయబడుతుందని, పీఎం కిసాన్ లబ్దిదారులు వచ్చే విడత పొందాలంటే తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఈ తనిఖీలో మండల వ్యవసాయాధికారి లావణ్య, వ్యవసాయ విస్తీర్ణాధికారులు, రైతులు తదితరులున్నారు.

# భక్తుల కొంగు బంగారం శ్రీ ఆంజనేయ స్వామి

**-ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి జయంతి వేడుకలు**
**-భక్తులతో కిటకిటలాడిన అంజన్న ఆలయాలు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 22 :** శ్రీ ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలు సంవత్సరంలో రెండు సార్లు నిర్వహించడం సంప్రదాయబద్ధంగా వస్తుంది. ఒకటి శ్రీ హనుమాన్ వైశాఖ మాసం దశమి రోజున అలాగే రెండవది శ్రీ ఆంజనేయ స్వామిని సీతా అమ్మవారు చిరంజీవిగా దీవించిన రోజైనా చైత్రమాసం పౌర్ణమి తిథి రోజున హనుమాన్ జయంతి ఉత్సవాలు జరుపుకుంటారు.శ్రీ ఆంజనేయ స్వామి అంజనీ దేవి కేశవ పుత్రుడు.వాయుదేవుని అంశతో జన్మించిన వారు.శ్రీ ఆంజనేయ స్వామి కార్యసాధకుడు. అసాధ్యమైన సీతాదేవి అన్వేషణను సుసాధ్యం చేసిన మహాబలుడు.శ్రీ రామచంద్ర గారికి సీతా అమ్మవారి జాడను నిర్దేశించిన వారు.సప్త చిరంజీవులలో ఒకరు. అలాగే పిలిస్తే పలికే భగవంతుడు. మానవులు దయనందిన జీవితంలో ఎదుర్కొనే సంకటాలను ఎడబాపే భగవంతుడు.లింగ బేధము భాషా బేధము లేకుండా దేశంలో అందరితో పూజించబడే శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రతి గ్రామంలోనూ ఉండడం విశేషం.తంత్ర శాస్త్రంలో శ్రీ హనుమాన్ పూజా విధానం గురించి వివరించబడింది.ఈ పూజను భక్తులు ఎవరైనా న్యాయబద్ధమైన నిజమైన కోరికలు ఏవైనా శ్రీ ఆంజనేయస్వామి నెరవేరుస్తారు.ఈ పూజను శనివారం, మంగళవారాల్లోగాని రాముని నక్షత్రమైన పునర్వసు తిథి రోజున గాని, శ్రీ ఆంజనేయ స్వామి జన్మించిన దశమి తిథి రోజున కానీ ప్రారంభించాలని చెప్పబడింది. చాలా సులభమైన ఈ పూజా విధానాన్ని భక్తులు ఎవరైనా నిర్వహించవచ్చు. 41 రోజుల పాటు రోజు ఒక మినపగింజను స్వామివారి శిరస్సుపై గాని పాదాల వద్ద గాని ధ్వజస్తంభం వద్ద కానీ సమర్పించి ఓం హం హనుమదే నమః అని కానీ శ్రీరామ నామ జపాన్ని స్మరిస్తూ 11 ప్రదక్షిణలు చేయవలెను. తదుపరి మరొక్క 41 దినములు చేసిన పిదప ఆ మినప గింజలను నదిలో నిమజ్జనం చేస్తే సకల కోరికలు నెరవేరుతాయని శాస్త్రంలో చెప్పబడింది.

**ఆలయాల్లో ఆంజనేయస్వామికి ఘనంగా పూజలు :**

మంథని పట్టణంలోని తమ్మి చెరువు కట్ట రావుల చెరువు కట్ట పెంచేరువు కట్ట వాగు గడ్డ బోయినపేట గ్రామంలో గల శ్రీ బలవీర హనుమాన్, గోదావరి నది తీరంలో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాల్లో భక్తులు స్వామి వారిని దర్శించుకుని తన్మయం చెందారు. ఉదయం నాలుగు గంటల నుండి స్వామి వారి దర్శనం కొరకు భక్తుల రాకతో పండుగ వాతావరణ నెలకొంది.

# మంత్రి శ్రీధర్ బాబుపై అసత్య ఆరోపణలు మానుకోవాలి




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 22 :**

ఫ్లెక్సీలో పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ ఫోటో లేదని కుల రాజ కీయం చేయడం సిగ్గుచేటని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సదానందం, జిల్లా అధ్యక్షులు సంటి మల్లేష్ మాదిగ అన్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 15న సరస్వతి పుష్కరాలను ఘనంగా ప్రారంభించారని తెలిపారు. పుష్కర కార్యక్రమాల ఫ్లెక్సీలో ఎంపీ ఫోటో పెట్టలేదని రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుపై ఎంపీ వంశీకృష్ణ చేయిస్తున్న, చేస్తున్న అసత్య ఆరోపణలను మాదిగ, మాదిగ ఉపకులాల తరుపున తెలంగాణ మాదిగ దండోరా పక్షాన తీవ్రంగా ఖండిస్తు న్నామని అన్నారు.తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు రోజుకు18 గంటలు పని చేస్తూ అహర్నిశలు తెలంగాణ ముఖ్యమంత్రితో శ్రమిస్తూ ప్రజాసేవకే అంకితమైన దుదిల్ల కుటుంబంపై ఎంపీ వంశీకృష్ణ డబ్బు బలంతో కృత్రిమ కుల రాజకీయాలు చేయడం సరి కాదన్నారు. కాళేశ్వరంలో జరిగిన సంఘటనకు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ లోకల్ అధికారులే కారణమని ఎంపీ మరిచి నీచ రాజకీయాలు చేయడం సిగ్గు చేటన్నారు.మంత్రి శ్రీధర్ బాబు కృషితోనే ఎంపీగా గెలిచిన సంగతి మార్చావా అని ప్రశ్నించారు. ఇన్చార్జి బాధ్యతలు తీసుకొని ఏడుగురు ఎమ్మెల్యేలను సమన్వయ చేస్తూ వంశీని అధిక మెజార్టీతో గెలిపించిన సంగతి మరిచి దిగజారుడు రాజకీయాలు చేయడం ఎందుకన్నారు. మాదిగ, మాదిగ ఉపకులాలకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా నిలుస్తున్న దుద్దిల్ల కుటుంబానికి అండగా దళిత సంఘాలు , ప్రజాసంఘాలు మద్దతుగా ఉంటామని ఈ సందర్భంగా తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా మంథని మండలం ఇంచార్జి మంతెన కుమార్ మాదిగ, గోదావరిఖని కార్పొరేషన్ ఇంచార్జి ఆవునూరి రాంబాబు మాదిగ, జిల్లా యువసేన నాయకులు అరికిల్ల భరత్ మాదిగ, రామగుండం నియోజవర్గ ఇంచార్జి కుంటాల కిషన్ మాదిగ, మారుపాక సంపత్, పెద్దపల్లి మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కృత్యాధార బోధనతోనే పిల్లలు త్వరగా నేర్చుకుంటారు

**-జిల్లా రిసోర్స్ పర్సన్ ఈర్ల సమ్మయ్య**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 22 :**

కృత్యాల నిర్వహణ ద్వారా తరగతి గదిలో వివిధ బోధనాభ్యసన ప్రక్రియలను కల్పించినప్పుడు పిల్లలు త్వరగా నేర్చుకుంటారని జిల్లా రిసోర్స్ పర్సన్ ఈర్ల సమ్మయ్య అన్నారు. గురు వారం ఆయన కమాన్ బోర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎంఈఓ, కోర్స్ డైరెక్టర్ ఐ. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల మూడవ రోజు శిక్షణ కార్యక్రమానికి ఈర్ల సమ్మయ్య పరిశీలకులుగా హాజర య్యారు.శిక్షణ కార్యక్రమం జరుగుతున్న తీరును పరిశీలించి,ఉపాధ్యాయుల హాజరు వివరాలు, భౌతిక వసతుల కల్పన, పలు పరిశీలన అంశాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా రిసోర్స్ పర్సన్ ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు తాము బోధిస్తున్న తరగతి గదిని అందంగా, ఆకర్షణీయంగా తయారు చేసుకోవాలని, పిల్లలు స్వేచ్ఛాపూరిత వాతావరణంలో నేర్చుకునే విధంగా అభ్యసన ప్రక్రియలు కల్పించాలన్నారు.గౌరవ పెద్దపల్లి జిల్లా కలెక్టర్,డీఈఓలు ఎఫ్ఎల్ఎన్ కార్యక్ర మం అమలుతీరుపై ప్రత్యేకశ్రద్ధ కన పరుస్తున్నందున,జిల్లాలోని ఉపాధ్యా యునీ,ఉపాధ్యాయులందరూ కలిసికట్టుగా, అంకితభావంతో పనిచేసి, ఎఫ్ఎల్ఎన్ లో అద్భుతమైన ఫలితాలు సాధించాలని, పెద్దపల్లి జిల్లాను రాష్ట్ర స్థాయిలో ముందు వరుసలో నిలబెట్టా లని ఈర్ల సమ్మయ్య కోరారు.తర్వాత ఎంఈఓ విజయ్ కుమార్ మాట్లాడారు. మండల స్థాయి శిక్షణ కార్యక్రమంలో ఆర్పీలు చెప్పిన ప్రతి విషయాన్ని చక్కగా విని, వాటిని పాఠశాలల్లో పక్కాగా అమలు చేయాలని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను కోరారు. ఈసారి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్యను పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు.అనంతరం భోజన విరామ సమయంలోఎంఈఓ విజయ్ కుమార్ దంపతుల వివాహ మహో త్సవం సందర్భంగా మండల ఆర్పీలు, టీచర్లు కలిసి వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.పెళ్లిరోజు శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్య క్రమంలో మండల రిసోర్స్ పర్సన్లు టి. చంద్రశేఖర్, ఎం.శ్రీనివాస్, కె.సదయ్య, జి.రమేష్, కె.రాజు కె.సంతోష్, ఇ. ఉమామహేశ్వరి, ఎస్. స్వరూపారాణి, మండలంలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పలువురు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో పచ్చి రొట్ట



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 22 :** కమాన్ పూర్ మండలంలోని రైతులకు పచ్చి రొట్ట అందుబాటులో ఉంది అని వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పచ్చి రొట్ట అయినటువంటి జిలుగలు రావడం జరిగిందని 30 కిలోల బస్తాకు సబ్సిడీ పోను రైతుకు 2138 రూపాయలు చెల్లించాలని పేర్కొన్నారు. ఇట్టి విత్తనాలు అవసరమున్న రైతులు పట్టాదారు పాస్ పుస్తకం నంబరు మరియు ఆధార్ కార్డు నెంబరు తీసుకొని సంబంధిత క్లస్టర్ విస్తీర్ణ అధికారి ద్వారా పర్మిట్ పొందాలని పేర్కొన్నారు. అట్టి పర్మిట్ సహాయంతో కమాన్ పూర్ లోని డీసీఎంఎస్ గోదాంలో మరియు డీసీఎంఎస్ గుండారం ఏ ఆర్ ఎస్ కె కమాన్ పూర్ లో డబ్బులు చెల్లించి విత్తన బస్తాలను తీసుకెళ్లాలని కోరారు.

## తెలంగాణ గురుకుల కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఎన్నిక



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 22 :** తెలంగాణ గురుకుల కాంట్రాక్ట్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గాన్ని గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. రాష్ట్ర నాయకులు బాకం సంతోష్, కొంకటి లింగమూర్తి, గంటే నాగరాజు, బాకం చిరంజీవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా కలువల రామానుజన్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, సెక్రెటరీగా నాగపురి శ్రీనివాస్, కోశాధికారిగా నాగపూరి మనోజ్, ఆర్గనైజేషన్ సెక్రెటరీగా భాస్కర్, జనరల్ సెక్రెటరీగా కాశిపాక శ్రీనివాస్ లను నియమించారు. బాకం సంతోష్, కొంకటి లింగమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో గత నాలుగు నెలల నుండి బిల్లులు రాక గుత్తేదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం తొందరగా బిల్లులు చెల్లించాలని కోరారు.ఈసందర్భంగా నూతన కార్యవర్గాన్ని పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## బూటకపు ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్‌జడ్జితో న్యాయవిచారణ జరిపించాలి



**చురకలు విలేఖరి, హుజురాబాద్, మే, 22 :** సిపిఐ (ఎంఎల్) మావోయిస్టు జాతీయ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరో 26 మంది పై బూటకపు ఎన్కౌంటర్ పై సిటింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని సామాజిక కార్యకర్త కొరిమి వెంకటస్వామి డిమాండ్ చేశారు కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో గురువారం నాడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ అంబుచ్ మాడులో పట్టుకొచ్చి కాల్చి చంపారని పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఆయన పేర్కొన్నారు మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపి కాల్పుల విరమణ పాటించాలని ఆయన కోరారు కూడు గూడు గుడ్డ వైద్య విద్య తదితర సౌకర్యాలు కల్పిస్తే అడవిలోకి నక్సలిజం కు ఎవరు పోరని ఆయన అన్నారు నక్సలిజం సామాజిక ఆర్థిక రాజకీయ అంశాలతో కూడుకున్నదని కొర్మి వెంకటస్వామి పేర్కొన్నారు ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేసి బలగాలను వెనక్కి రప్పించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ హత్యలపై సెట్టింగ్ జడ్జి చె విచారణ జరిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కొత్త బదిలీ విధానాన్ని రద్దు చేయకపోతే పోరాటానికి సిద్ధం

**-ఐఎన్‌టి యుసి ఆర్జీ త్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 22 :** కార్మికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా తీసుకువచ్చిన కొత్త బదిలీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ,ఐఎన్‌టి యు సి సెక్రటరీ జనరల్ మరియు రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్ నాయకత్వం లో కార్మికుల కొరకు పోరాటం చేయడం జరుగుతుందని తెలిపారు. ఐఎన్టీయూసీ ఆర్జీ త్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సింగరేణి మేనేజ్మెంట్ ఇటీవల విడుదల చేసిన బదిలీ నిబంధనల సర్క్యులర్ పూర్తిగా కార్మికుల అభ్యున్నతికి వ్యతిరేకంగా ఉందని తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పటికే సెక్రటరీ జనరల్, మినిమం వెజ్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ గారు సి& ఎండి బలరాంకి, డైరెక్టర్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఇచ్చిన సర్క్యులర్ లలో ముఖ్యంగా పర్చేజ్ డిపార్ట్మెంట్, కోల్ బ్రాంచ్, స్టోర్స్, రిక్రూట్మెంట్ సెల్, అకౌంట్స్ వంటి ముఖ్యమైన పోస్టుల్లో పనిచేసే ఉద్యోగులు కనీసం 4 సంవత్స రాల సేవ పూర్తి చేసినపుడే బదిలీకి అర్హులు కావాలన్న నిబంధన,ఈ కీలక పోస్టుల్లో ఇప్పటికే పని చేసిన ఉద్యోగు లను మళ్లీ నియమించరాదన్న నిబంధన ,పర్మనెంట్ ఉద్యోగి బదిలీ కోసం కనీసం3 సంవత్సరాల సేవ అవసర మన్న నిబంధన,ఉద్యోగ జీవితంలో కేవలం రెండు సార్లు మాత్రమే రిక్వెస్ట్ ట్రాన్స్ఫర్‌కు అవకాశం ఇవ్వడం మరియు మ్యూచువల్ ట్రాన్స్ఫర్‌కు 10 సంవత్సరాల లోపు సంబంధిత ఏరియాలో పని చేసిన అనుభవం ఉండకూడదన్న నిబంధన వంటివి ఇవన్నీ సింగరేణి చరిత్రలో ఎన్నడూ లేని విదంగా కఠినంగా ఉన్నాయన్నారు. ఈ విధానాలు ఉద్యోగు ల్లో తీవ్రమైన మానసిక ఒత్తిడిని కలిగి స్తున్నాయని, కుటుంబ జీవితం,ఉద్యోగ భద్రతపై ప్రతికూల ప్రభావం చూపిస్తు న్నాయని పేర్కొన్నారు. అంతేకాక, ఈ విధానాలు సంస్థ ఉత్పత్తి సామర్థ్యాన్నీ ప్రభావితం చేసే అవకాశముందని, కార్మికుల మనోభావాలను గౌరవించకుండా, గుర్తింపు సంఘాలతో సంప్రదించకుండా తీసుకొచ్చిన ఈ సర్క్యులర్‌ను ఐఎన్‌టి యుసి పూర్తిగా వ్యతిరేకిస్తోందన్నారు. దీనిని వెనుకకు తీసుకోకపోతే మరో కార్మిక పోరాటం చేయడం జరుగు తుంది. దానిలో భాగంగా ప్రతిమైన్, డిపార్ట్మెంట్‌లలో విధులకు హాజరయ్యే ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమాలు చేయాలని పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శులు గడ్డం తిరుపతి యాదవ్,ఎల్లంకి రామారావు,ఉయ్యాల కుమారస్వామి,మద్ది రాజు కుమార్, సోషల్ మీడియా ఇంచార్జి మేకల మారుతి యాదవ్, సెక్యూరిటీ విభాగం అసిస్టెంట్ పిట్ సెక్రటరీ ఏరువాక కుమారస్వామి పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జీనియస్ చెస్ క్రీడాకారులు

**-క్రీడాకారులను అభినందించిన మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 22 :** హైదరాబాదులోని లాల్ బహదూర్ స్టేడియంలో ఈనెల 23 నుండి 25 వరకు జరగనున్న రాష్ట్రస్థాయి చదరంగ పోటీలకు ఎంపికైన కరీంనగర్ జీనియస్ చెస్ క్రీడాకారులు (బాలుర విభాగం) ఉమాంగ్ సోనీ, దేవేంద్ర సింగ్, శ్రీ వాస్తవ్,శ్రీహన్ (బాలికల విభాగం) శ్రీహంసిని, తాన్వి లను గురువారం రోజున కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయ్ అభినందించారు. ఈ సందర్భంగా జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య మాట్లాడుతూ ఈనెల 11 గోదావరిఖని లో జరిగిన అండర్ 9 చదరంగం పోటీ లో జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారు లు బాలుర విభాగంలో ఉమాంగ్ సోనీ, దేవేంద్ర సింగ్ శ్రీవాస్తవ్,శ్రీహాన్ బాలికల విభాగం మొదటి స్థానం శ్రీ హంసిని రెండవ స్థానం తాన్వి ఎంపిక య్యారని తెలిపారు. రాష్ట్రస్థాయి చదరం గా పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 23 నుండి 25 వరకు హైదరాబాదులోని లాల్ బహదూర్ స్టేడియంలో జరిగే పోటీలలో పాల్గొనను న్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ కోఆర్డినేటర్ సృజన్, డైరెక్టర్ సీనియర్ కోచ్ కంకటి అనుప్ కుమార్, అకాడమీ బాధ్యులు అభిరామ్, రేవిక్ ,అరుణ్ ,నితిన్ ప్రభు, చంద్ర,శ్రీనిజ,స్వాతి,వరుణ్ క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విమర్శలు మానుకోండి అభివృద్ధికి సహకరించండి

**-బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య**
**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 22 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు విమర్శలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డిలు గురు వారం పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఎల్లారెడ్డి పేట కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో దోమ్మాటి నర్సయ్యమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి జరిగినటువంటి అభివృద్ధి 16 నెలల కాలంలోనే అభివృద్ధితోపాటు భారీ ఎత్తున సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు ఇందిరమ్మ లబ్ధిదారుల కు పట్టాలు ఇచ్చే కార్యక్రమంలో కే కే మహేందర్ రెడ్డి పాల్గొంటే మీకు ఏమిటి ఇబ్బందని అన్నారు అధికారులు పిలిచిన మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ రానప్పుడు వచ్చిన కే కే మహేందర్ రెడ్డి వచ్చి అభివృద్ధి పనులు చేస్తుంటే ఎందుకు విమర్శించడం అన్నారు సిరిసిల్ల నియోజకవర్గంలో అభివృద్ధి పనులను చేపిస్తుంటే ఓర్వలేకనే ఆయనపై విమర్శించలు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు మంత్రిగా ఉన్నప్పుడే పోలీసుల మధ్య వచ్చి వెళ్లిపోయేవాడని ఇప్పుడు ఆయన కు రావడం కుదరదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం పేద ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు సేవ చేస్తుందన్నారు ప్రోటోకాల్ విమర్శలు మానుకొని రాష్ట్ర ప్రభుత్వ పరంగా




ఎలాంటి ప్రోటోకాల్ పాటిస్తే ఇక్కడ కూడా ఎమ్మెల్యే కేటీఆర్ కు అదే ప్రోటోకాల్ వర్తిస్తుందన్నారు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుకు కాళేశ్వరం అవినీతిలో నోటీసులు పంపిస్తే ఎందుకు భయపడుతున్నారని చట్టపరంగా ఎదుర్కోవాలన్నారు చట్టానికి అందరూ సమానులే అన్నారు ఇసుక విషయంలో జిల్లా కలెక్టర్ ఒక పాలసీ విధానం చేస్తున్నారని ఆ పాలసీ విధానంతో ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక అందించడం జరుగుతుందన్నారు మంజూరులో లబ్ధిదారులకు ఇబ్బందులు ఉంటే మహిళా సంఘం నుండి లక్ష రూపాయల రుణం కూడా ఇప్పించడం జరుగుతుందన్నారు సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ నాయకులు వంగ గిరిధర్ రెడ్డి, చెన్ని బాబు బండారి బాల్ రెడ్డి నంది కిషన్ గంట బుచ్చా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ షిర్డీ సాయిబాబా 27వ వార్షికోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 22 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో 27వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ షిరిడి సాయిబాబా తో పాటు ఆలయంలోని శ్రీ అయ్యప్ప స్వామి శ్రీ ఆంజనేయ స్వామి శ్రీ రాజరాజేశ్వర స్వామి వార్లకు స్థాపిత దేవత పూజలు హెూమాలు పూర్ణాహుతి శివకళ్యాణం అయ్యప్ప స్వామికి పడిపూజ అభిషేకాలు ఆలయ ప్రధాన అర్చకులు గుండయ్య శర్మ,గౌతమ్‌శర్మ,జగన్నాథ్‌శర్మ,దుభేలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తకోటికి ఆలయ కమిటీ ప్రతినిధులు బొమ్మ కంటి భాస్కర్ గుప్తా, గంప ఆంజనేయులు గుప్తా, సుధాకర్ గుప్తా, రాజు గుప్తా, కందుకూరి రవి ఆధ్వర్యంలో తీర్థ ప్రసాద వితరణలతో పాటు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా స్వామివారిని బ్లాక్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు దొమ్మటి నరసయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి నందికిషన్ మండే శ్రీనివాస్‌యాదవ్ తదితరులు స్వామివారలను దర్శించుకున్నారు.

## సరస్వతి పుష్కరాలకు తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 22 :** సరస్వతి పుష్కరాలకు కమాన్ పూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గురువారం తరలి వెళ్లారు. కమాన్ పూర్ మండల కేంద్రం నుండి సరస్వతి పుష్కరాలకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్ ఆధ్వర్యంలో సుభాష్ నగర్ నుండి ఒక బస్సు సరస్వతి పుష్కరాలు పురస్కరించు కొని ఐటీ శాఖ మరియు పరిశ్రమలు శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు కమాన్ పూర్ మండలం అన్ని గ్రామాలకు ఉచితంగా ప్రజలకు బస్సుసౌకర్యం కల్పించారు ఈ అవకాశాన్ని పురస్కరించుకొని అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు ఆధ్వర్యంలో కాలేశ్వరం ముక్తేశ్వర దేవస్థానానికి అక్కడ త్రివేణి సంగమం ప్రవహిస్తున్న గోదావరికి ఈ సంవత్సరం సరస్వతి పుష్కరాలు వచ్చిన సందర్భంగా కమాన్ పూర్ మండల ప్రజలు ఈ అవకాశాన్ని చదివినవం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుక్క రవి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్యాల మల్లేష్, దాసరి రాజేష్ లడ్డు కామెరా నరేష్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొంతశ్రీనివాస్,మంథని రామస్వామి,దాసరి రవి తదితరులు పాల్గొన్నారు.

## డా గంగాసాగర్‌ను సన్మానించిన బిట్లుగు కార్తీక్



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి , మే 22 :** పట్టణంకి చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) రాజ్యాంగ సవరణలు రాష్ట్ర స్థానిక శాఖల ధ్రువీకరణ జాతీయ కమిటీ మెంబర్ గా ఎన్నికైన డాక్టర్ గంగసాగర్ ను శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ జాతీయ కమిటి మెంబర్ గా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని ఇలాంటి ఉన్నత పదవులు ఇంకా ఎన్నో సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జంగం విజయ్,బంటుపేట యువసేన అధ్యక్షులు బిట్లుగు కార్తీక్,పొట్ట లక్ష్మినర్సయ్య,నీరటి సురేష్, కమటం భరత్,కోట రాజేందర్,తదితరులు ఉన్నారు.

# ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

**-భాగ్యరెడ్డి వర్మ చరిత్ర అందరూ తెలుసుకోవాలి**
**-జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్,మే 22 :** దళితుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసినఎం.భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను గురువారం కరీంనగర్లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ కేంద్రం వద్దగల భాగ్యరెడ్డి వర్మ విగ్రహానికి మాన్యశ్రీ భాగ్యరెడ్డి వర్మ జయంతి ఉత్సవ కమిటీ మరియు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,చొప్పదండి శాసన సభ్యుడు మేడిపల్లి సత్యం,మనకొం డూర్ మాజి శాసనసభ్యుడు అరేపల్లి మోహన్ లు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడు తూ దళితుల అభ్యున్న తికి, దళిత మహిళల విద్య, అభివృద్ధి కోసం భాగ్యరెడ్డి వర్మ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. భాగ్యరెడ్డి వర్మ 1906-1933 మధ్య హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి,వారి అభ్యున్న తికి గట్టి పునాదులు వేశారని కొనియా డారు.భాగ్యరెడ్డి వర్మ జయంతిని అధి కారికంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు.మహనీయుల ను గౌరవించుకోవడంతో పాటు వారి స్ఫూర్తితో సమాజ హితం కోసం ముం దుకు సాగేందుకు ఈ వేడుకలు దోహద పడతాయని అన్నారు.భాగ్యరెడ్డివర్మ అడుగుజాడల్లో నడుస్తూ,ఆయన ఆశ యాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే జయంతిలోగా సుడా నిధులతో భాగ్యరెడ్డివర్మ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అదే విధంగా ఐలాండ్ సుందరీకరణకు నిధులు కేటాయిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. తదనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి పవన్ కుమార్,జిల్లా కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్య క్షులు కొరివిఅరుణ్‌కుమార్, భాగ్యరెడ్డి వర్మ జయంతి ఉత్సవ కమిటీ సభాధ్య క్షుడు కాడేశంకర్,కార్యనిర్వహణ అధ్య క్షుడు బొగ్గుల మల్లేశం, మాల జేఏసీ నాయకులు, మాన్యశ్రీ భాగ్యరెడ్డి వర్మ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు మేడి మహేష్,దండి రవీందర్, దామెర సత్యం జుంజుపల్లి వివేక్, సౌడమల్ల సన్నీ ఎడ్వర్డ్, దార స్వరూప, మెడి అంజయ్య, వెన్నం రాజ మల్లయ్య, గంటల రేణుక, గంటల మహేందర్, మద్దెల రాజేందర్, బూర రేణుక,సంబోధిత లత, యను మల మంజుల తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలి

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**చురకలు విలేకరి, జగిత్యాల, మే 22 :** విద్యార్థుల్లో దేశభక్తితో పాటు మన సాంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులకు నేర్పించాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక ఓల్డ్ హై స్కూల్ జగిత్యాల లో జరుగుతున్న ఐదు రోజుల ఉపాధ్యాయుల వృత్యాంతర శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని కోరారు. సిలబస్ లో వస్తున్న మార్పుల వల్ల ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలని వారు కోరారు.పాఠశాల మౌలిక సదుపాయాల విషయంలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము, జగిత్యాల అర్బన్ మండల విద్యాధికారి చంద్రకళ, రిసోర్స్ పర్సన్స్ సిహెచ్ పి శ్రీనివాస్, కృష్ణ సాయి, రాజకుమార్, చంద్రశేఖర్, జగదీశ్వర్, దేవేందర్ రెడ్డి, పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**చురకలు విలేకరి, వెల్గటూర్, మే 22 :** వెల్గటూర్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.శ్రీ రామ భక్త ఆంజనేయ శివలింగ స్వామి ఆలయం లో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు జరిగాయి.శ్రీశ్రీశ్రీ హరి మౌన స్వామి ఆధ్వర్యంలో స్వామి వారికి ఉదయం విశేష అభిషేక పూజలతో పాటు పంచకుండాత్మక హనుమాత్ కవచహవనం పూజలు, యజ్ఞాలను నిర్వహించారు. ఈ పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ ప్రధాన అర్చకులు వకులబరణం నరసింహస్వామి ఆధ్వ ర్యంలో పూజలు జరిగాయి.హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో గీతాపారాయణం నిర్వహిం చారు.అలాగే రామయ్య స్వామి ఆధ్వ ర్యంలో బోధనలు చెప్పించారు. అనంతరం శ్రీ సాయి స్టోన్ క్రేషర్ యజమాని కొక్కిరాల సంధ్య వేణుగోపాల్ రావు,ఇంచార్జి లచ్చులగారి శ్రీనివాస్ గౌడ్ లు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. 41 రోజులు దీక్ష వేసిన స్వాములు మాల విరమణ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ సందీప్ రెడ్డి,గంద్ర శ్రీకాంత్ రావు,గుమ్ముల సతీష్, జూపాక కిరణ్,గుమ్ముల వెంకటేష్,కాసాని శ్రీనివాస్, వెలగందుల సంతోష్,గుమ్ముల అజయ్,గట్ల కృష్ణ, పెద్దూరి వెంకటేష్, కమిటి సభ్యులు దీక్ష స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం



**-రైతులు ఆందోళనకు గురికావద్దు**
**-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**చురకలు విలేకరి, ధర్మపురి, మే 22 :** అకాల వర్షం కారణంగా తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండలం జైన గ్రామంలోనీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా బుధవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన వడ్లను పరిశీలించి రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, అధికారులతో మాట్లాడానాని ,రైతులు ఎవ్వరు అధైర్య పడాల్సిన అవసరం లేదని తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,ఎక్కడ రైతులకు ఇబ్బందులు కలిగించకుండా ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఎక్కడ ట్రాన్స్పోర్ట్ కు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఏమైనా ఇబ్బందులు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చనీ ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుముల లక్ష్మణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుంట సుధాకర్, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంచముఖ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు



**చురకలు విలేకరి, రాయికల్, మే 22 :** రాయికల్ మండలం తాట్లవాయి గ్రామంలో ఇటీవల నూతనంగా ప్రతిష్ఠించిన పంచముఖ హనుమాన్ ఆలయంలో హనుమాన్ జయంతి, విగ్రహం ప్రతిష్టించి 41 రోజులు పూర్తికావస్తున్న సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులకు అన్న వితరణ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ లావుడ్యా సంధ్యారాణి సురేంధర్ నాయక్, హనుమాన్ భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో హనుమాన్ జయంతి వేడుకలు



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 22 :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుబంధాలయమైన ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో గురువారం పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారికి అభిషేకం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు వేలాది గా తరలివచ్చి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయం తో పాటు అన్ని అనుబంధ ఆలయాల్లో బారులు తీరి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, అర్చకులు ఒద్దిపర్తి నర్సింహ మూర్తి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి చొరవతో సమస్య పరిష్కారం

**-కృతజ్ఞతలు తెలిపిన రైతులు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 22 :** ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఏర్పడ్డ సమస్యతో దాన్యం రవాణా నిలిచిపోవడంతో మాజీ మంత్రి చొరవతో సమస్య పరిష్కారం అయింది. దీంతో పలువురు రైతులు జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. జగిత్యాల రూరల్ హబ్సిపూర్ గ్రామంలో నూతనంగా వేసిన సీసీ రోడ్ ఎత్తు కావడంతో విద్యుత్ తీగలు తాకడంతో ధాన్యం కొనుగోలు కేంద్రానికి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీనితో ధాన్యం నిలిచిపోయిందని గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి విద్యుత్ అధికారులతో మాట్లాడి, అడ్డుగా ఉన్న విద్యుత్ తీగల ఎత్తు పెంచాలని సూచించారు. సంబంధించిన అధికారులతో మాట్లాడి వాహనాలు పంపాలని సూచించారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 22 :** ధర్మపురి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ షాది ముభారక్ చెక్కులను ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పంపిణీ చేశారు. 54 మంది లబ్ధిదారులకు మంజూరైన సుమారు 54 లక్షల రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మీ చెక్కులను లబ్దిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్, డిప్యూటీ తహశీల్దార్ సుమన్,నాయకులు సంఘనబట్ల దినేష్, చిలుముల లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**-గ్రామ శాఖ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకోండి**
**-దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు**
**-కాంగ్రెస్ పార్టీ సమావేశంలో రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**చురకలు విలేఖరి చిగురుమామిడి మే 22 :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని,రాబోయే ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పిలుపునిచ్చారు.గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశానికి రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీ గ్రామగ్రామాన పునవ్యవస్థీకరిస్తూ మండల సమావేశాలు జరుగుతున్నట్లు చెప్పారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లి మరింత కష్టపడాలని, తన అసెంబ్లీ ఎన్నికల కన్నా మరింత ఎక్కువ కష్టపడతానని మంత్రి చెప్పారు.ఏమైనా గ్రూపు రాజకీయాలు ఉంటే వాటిని పక్కన పెట్టి కలిసికట్టుగా అన్ని స్థానాల్లో గెలిచేలా ముందుకు వెళ్లాలని చెప్పారు. గ్రామస్థాయిలో కార్యకర్తల్లో నాయకుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపేందుకు మూడు సంవత్సరాల పైన పనిచేసిన వారికి ప్రమోషన్ వస్తుందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ,జడ్పిటిసి అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని,అందుకు పార్టీ కార్యకర్తలు ,నాయకులు సైనికుల్లా పని చేయాలని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి ప్రజాపాలన ప్రభుత్వంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని, అధికారులకు వచ్చిన 48గంటల్లో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,2వందల యూనిట్ల ఉచిత విద్యుత్,5వందలకే గ్యాస్,2లక్షల రూపాయల రుణమాఫీ, సన్న బియ్యం పంపిణీ,సన్న వడ్లకు 500బోనస్,ఆరోగ్యశ్రీ 10లక్షల వరకు చికిత్స,60వేల ఉద్యోగాలు భర్తీ, కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు అనేక కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని వాటిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఇంద్రమ్మ ఇండ్ల ను ఎంపికను పారదర్శకంగా చేపడుతున్నామని,ఇందిరమ్మ ఇల్లు రాని వారు అధర్య పడవద్దని సెకండ్ విడుతలో అర్హులందరికీ వచ్చేలా కృషి చేస్తామని చెప్పారు. గతంలో దొడ్డు బియ్యం దారిలోనే అమ్ముకునే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు సన్న బియ్యం అడిగి మరీ తీసుకుంటున్నారని సంతోషం వ్యక్తం చేశారు.గ్రామాల్లో సీసీ రోడ్లు, తాగునీటి సమస్య లేకుండా అనుచరులు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. హుస్నాబాద్ అంటే ఎక్కడికి వెళ్లిన మరింత గౌరవం పెరిగేలా పని చేస్తున్నానని పేర్కొన్నారు.హుస్నాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తూ సమర్థవంతంగా పనిచేస్తున్నానని, మరింత బలం చేకూరాలంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను విజయం సాధించేలా కృషి చేయాలని కోరారు.గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసేలా గ్రామశాఖ అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని సూచించారు. మండల, గ్రామ,బ్లాక్ అధ్యక్షులకు దరఖాస్తులను కార్యకర్తలు దగ్గర నుండి పీసీసీ పరిశీలకులు రఘునాథ్ రెడ్డి,నమిలా శ్రీనివాస్ లు తీసుకున్నారు.ఈనెల 25వరకు కార్యకర్తల నుండి దరఖాస్తులను స్వీకరిస్తామని ఆసక్తి గల కార్యకర్తలు,నాయకులు 25లోపు తమకు అందజేయాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్,జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్,ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, డైరెక్టర్లు కుదుపుద్దిన్, కూతురు రవీందర్ రెడ్డి, భారతి దేవి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణు గోపాల్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అందేమేకల పరశురాములు,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కాంతాల మహిపాల్ రెడ్డి, మహిళ మండల అధ్యక్షురాలు పోలు స్వప్న,నాయకులు దాసరి ప్రవీణ్ కుమార్ నేత,వంగర మల్లేశం,కాటం సంపత్ రెడ్డి, మహమ్మద్ బాబు మియా,అందే సురేష్,జిల్లెల రమేష్, బోయిని నరేష్, పలు గ్రామాల గ్రామశాఖల అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 22 :** అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్లో మున్సిపల్ అధికారులతో జగిత్యాల అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జగిత్యాల పట్టణంలో వార్డులలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.అభివృద్ధి పనుల పురోగతి పై చర్చించారు. వివిధ కారణాలతో ఆగిపోయిన అభివృద్ధి పనులకు తిరిగి టెండర్లు నిర్వహించాలని,వర్షాకాలం ముందే అభివృద్ధి పనులు జగిత్యాల పట్టణంలో త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిఈ నాగేశ్వర్, పబ్లిక్ హెల్త్ డి ఈ వరుణ్, ఏఈలు శరణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారి పరీక్షను సజావుగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 22 :** గ్రామ పాలన అధికారి పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ఝు తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ,మే 25 ఆదివారం నాడు ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలకు సిరిసిల్ల జిల్లాలో 65 మంది అభ్యర్థులు హాజరవుతారని, గీత నగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నోడల్ అధికారిగా ఈ పరీక్షలు జరుగుతాయని అన్నారు.పరీక్ష కేంద్రాలకు ఉదయం 8 గంటల వరకు ప్రశ్నా పత్రాలు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్& చేతి గడియారాలు అనుమతి లేదని అన్నారు. పరీక్షల ముగిసిన తర్వాత అభ్యర్థుల జవాబు పత్రాలను సీజ్ చేసి ఎస్కార్ట్‌తో కన్వీనర్ జేఎన్టీయూ హైద్రాబాద్‌కు పంపాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రంలో ప్రతి బెంచ్‌కు ఒక అభ్యర్థి ఉండేలా చూడాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 10 గంటలకు మూసివేయడం జరుగుతుందని గేటు మూసివేసిన తర్వాత అభ్యర్థులను లోనికి అనుమతించవద్దని పరీక్షా సమయంలో నిరంతరాయంగా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు.పరీక్ష కేంద్రాలలో గోడ గడియారాలు ఏర్పాటు చేయాలని,ప్రతి అరగంటకు అభ్యర్థులకు సమయం తెలిసేందుకు మోగాలని , పరీక్ష కేంద్రాల పరిసరాల్లో న జిరాక్స్ షాపులను మూసివేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో రామ్ రెడ్డి, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్ ప్రిన్సిపల్ శారద ఎం.డి.సెస్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

## సరస్వతి పుష్కరాల్లో 8వ రోజు

# భక్తుల రద్దీ కొనసాగుతోంది



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (కాళేశ్వరం పుష్కర ఘాట్) మే 22 :** మంథని నియోజకవర్గంలోని కాళేశ్వరం సరస్వతి నదీ పుష్కర మహోత్సవాల్లో భాగంగా గురువారం 8వ రోజు ఘనంగా కొనసాగుతోంది.తెల్లవారు జాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున మన రాష్ట్రం నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చి పుష్కర స్నానాలు ఆచరిస్తున్నారు.పుణ్య స్నానాలు, ప్రత్యేక పూజలు, హారతులతో ఘాట్‌ల పరిసరాలు భక్తిశ్రద్ధలతో మార్మోగుతున్నాయి. భక్తులు అమ్మవారి దర్శనార్థం బారీ క్యూలైన్లలో నిలబడి భక్తిని చాటుకుం టున్నారు. పుష్కర స్నానానికి భద్రతా దళాలు, పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది సహా వాలంటీర్లు సమర్థంగా సేవలందిస్తున్నారు.భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో, అధికారులు అదనపు ఏర్పాట్లు చేపట్టారు.ట్రాఫిక్ నియంత్రణ, నీటి సరఫరా,వైద్య సహాయ కేంద్రాలు, విస్తృతంగా అందుబాటులో తెచ్చారు. పుష్కరాల ముగింపుకు ఇంకా 4 రోజులు సమయం ఉన్నందున భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో యంత్రాంగం అన్ని ఏర్పాట్లులో నిమగ్నమయ్యారు.భక్తులు పుష్కరాల్లో పాల్గొనాలని, సూచించిన మార్గదర్శకాలను పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విజ్ఞప్తి చేశారు.

# వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




**-ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి**
**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 22 :** ముందస్తు వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాల కారణంగా ముంపునకు గురయ్యే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. నాలాల్లో పేరుకుపోయిన చెత్త ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి డ్రైనేజీ నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. శిథిలావస్థకు చేరిన, పాత ఇండ్లు వర్షాలకు నాని కూలిపోయే అవకాశం ఉన్నందున అక్కడ నివసించే వారిని ఖాళీ చేయవలసిందిగా సూచించాలని తెలిపారు. ఐరన్ విద్యుత్ స్తంభాలు, విద్యుత్ లైన్లు ట్రాన్స్ఫార్మర్ల వల్ల జరిగే ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. రోడ్లపై ప్రమాదకరంగా ఏర్పడిన గుంతలను పూడ్చాలని రోడ్లు భవనాల శాఖ అధికారులకు సూచించారు.మున్సిపల్ శాఖలోని డిఆర్ఎఫ్ టీం అప్రమత్తంగా ఉండాలన్నారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఆపదమిత్ర శిక్షణ పొందిన వాలంటీర్లను వినియోగించుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉండడంతో అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది అందుబాటులో ఉండాలని, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలని అన్నారు. ఈ సమావేశంలో రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.